# షడ్దర్శనములు



కళానిధి సత్యనారాయణ మూర్తి

సంపాదకుడు :
“సంస్కృతమిత్ర”
డా॥ రేమెళ్ళ అవధానులు

శ్రీ వేదభారతి
2015

# షడ్దర్శనములు

## విషయ సూచిక


**ఒకటవ అధ్యాయము** **13**

1. ప్రవేశిక
2. దర్శన విభజన

**రెండవ అధ్యాయము** **17**

1. చార్వాకదర్శనం
2. జైనదర్శనం
3. బౌద్ధదర్శనం
4. ఆస్తికదర్శనాలు
5. జ్ఞాన మీమాంస
6. దర్శన సారస్వతం

**మూడవ అధ్యాయము** **38**

**న్యాయ దర్శనం**

1. ప్రవేశిక
2. 'న్యాయం' అంటే ఏమిటి?
3. ఈ దర్శన ధ్యేయం ఏమిటి?
4. జీవాత్మ – పరమాత్మ
5. సృష్టి – ప్రళయం
6. ప్రమాణములు
   (1) ప్రత్యక్షము
   (2) అనుమానము
7. ఉపసంహారం

**నాల్గవ అధ్యాయము** **60**

**వైశేషికదర్శనం**

1. ప్రవేశిక
2. పదార్థాలు
   (1) ద్రవ్యం
   (2) గుణములు
   (3) కర్మ
   (4) సామాన్యము
   (5) విశేషము
   (6) సమవాయము
   (7) అభావము
3. అణుసిద్ధాంతం
4. పీలుపాకవాదం – పిఠర వాదం
5. వైశేషికం గ్రీసు నుండి రాలేదు
6. సృష్టి
7. వైశేషికం నిరీశ్వరమా?
8. నైతికత – మోక్షం
9. ఉపసంహారం

**అయిదవ అధ్యాయము** **90**

**సాంఖ్యదర్శనము**

1. ఉపోద్ఘాతము
2. సాంఖ్యదర్శన సారస్వతం
3. సాంఖ్యం అంటే ఏమిటి?
4. సాంఖ్యదర్శన సారసంగ్రహం

5. ప్రకృతి
6. పురుషుడు
7. త్రిగుణములు
8. తత్త్వాల ఆవిర్భావం
9. ప్రకృతి పురుషుల అన్యోన్య సహకారం
10. లింగశరీరము - పునర్జన్మ
11. మోక్షం
12. సాంఖ్యము నిరీశ్వరమా?
13. ఉపసంహారము

**ఆరవ అధ్యాయము** **117**

**యోగదర్శనము**

1. ఉపోద్ఘాతము
2. పతంజలి
3. సారస్వతం
4. 'యోగం' అంటే ఏమిటి?
5. చిత్తము
6. చిత్తవృత్తులు
7. యోగాంశాలు
8. యోగసాధనకు కావలసిన నియమాలు
9. యోగికి లభించే సిద్ధులు
10. యోగభ్రష్టత్వం
11. ఈశ్వరుడు
12. కైవల్యం లేక ముక్తి
13. ఉపసంహారం

## పూర్వమీమాంస

1. ప్రవేశిక
2. 'మీమాంస' అంటే ఏమిటి?
3. సారస్వతం
4. భట్టు ప్రభాకరుల భిన్నాభిప్రాయాలు
5. సూత్రాలు, అధికరణాలు, భాష్యాలు
6. మీమాంసా దర్శన సంక్షిప్త వివరణ
7. ప్రమాణములు

   (1) ప్రస్తావన

   (2) ప్రత్యక్షము

   (3) అనుమానము

   (4) శబ్దము

   (5) ఉపమానము

   (6) అర్థాపత్తి

   (7) అనుపలబ్ధి
8. అపూర్వము
9. ఈశ్వరుడు
10. వేదాలు
11. ఆత్మ
12. మోక్షము
13. ఉపసంహారం

## ఉత్తర మీమాంస

1. ప్రవేశిక
2. బాదరాయణుడు
3. సారసత్వం
4. బ్రహ్మసూత్రాలు
5. బ్రహ్మం – విశ్వం
6. జీవుడు – బ్రహ్మము
7. మోక్షం
8. వర్ణాశ్రమ ధర్మాలు
9. సారసంగ్రహం
10. శ్రీ శంకరులు – అద్వైతం
    (1) జీవిత సంగ్రహం
    (2) అద్వైత సిద్ధాంతం
11. భగవద్రామానుజులు – విశిష్టాద్వైతం
    (1) జీవిత సంగ్రహం
    (2) విశిష్టాద్వైత సిద్ధాంతం
12. శ్రీ మధ్వాచార్యులు – ద్వైతం
    (1) జీవిత సంగ్రహం
    (2) ద్వైత సిద్ధాంతం
13. భాస్కరాచార్యులు – భేదాభేదం
14. శ్రీ నింబార్కుడు – ద్వైతాద్వైతం
15. శ్రీ వల్లభాచార్య – శుద్ధాద్వైతం
    (1) జీవిత సంగ్రహం
    (2) శుద్ధాద్వైత సిద్ధాంతం
16. ఉపసంహారం

# మా ధ్యేయం

భారతీయ తత్త్వశాస్త్రంలో దర్శనాలకు ఎనలేని స్థానం ఉంది. వేద ప్రమాణాన్ని అంగీకరించని దర్శనాలను నాస్తిక దర్శనాలని, అంగీకరించిన దర్శనాలను ఆస్తిక దర్శనాలని అంటారు. నాస్తిక దర్శనాలు ప్రధానంగా చార్వాక, బౌద్ధ, జైనాలు. ఆస్తిక దర్శనాలు న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, పూర్వమీమాంస, ఉత్తర మీమాంసా దర్శనాలు.

ఈ దర్శనాలను రేఖామాత్రంగానైనా అర్థం చేసుకుంటే ఉపనిషత్తులను, బ్రహ్మసూత్రాలను, భగవద్గీతను, త్రిమతాలను సమగ్రంగా అవగాహనలోకి తెచ్చుకోవడం సులభమౌతుంది.

ఈ దర్శనాల మీద ఉద్గ్రంథాలు సంస్కృతంలోను, తెలుగులోను, ఆంగ్లంలోను కూడా ఉన్నాయి. అయితే ఇవన్నీ అత్యంత గహనంగా, గ్రాంథిక భాషలో, సాంకేతికపదవిన్యాసాలతో రచించబడి సామాన్యులకు దురవగాహ్యంగా ఉన్నాయి. భారతీయ తత్త్వశాస్త్రం మీద ఆసక్తి గలవారు ఆ గ్రంథాలు చదివే ముందు వారికి ఈ దర్శనాలను పరిచయం చేస్తే ఆ గ్రంథాలు సులభగ్రాహ్యం అవుతాయని, ఆ గ్రంథాలను అధ్యయనం చెయ్యడానికి అవకాశంలేని వారికి ఈ చిన్న పుస్తకం చదివితే దర్శనాల మీద కనీస అవగాహన కలుగుతుందనే ధ్యేయంతో ఈ పుస్తకం సులభశైలిలో రచించి ప్రచురించబడింది. విజ్ఞులు ఆదరిస్తారనే ఆశతో,

**ప్రకాశకులు**

# ముందుమాట

భారతీయ తత్త్వశాస్త్రాన్ని సమగ్రంగా అవగాహన చేసుకోవాలంటే, అందులోనే భాగమైన దర్శన సాహిత్యాన్ని అధ్యయనం చేయడం తప్పనిసరి. ఈ దర్శనాలన్నీ త్రిమతాచార్యులు రంగప్రవేశం చేయడానికి ముందే ఆవిర్భవించాయి, అధ్యయనంలో ఉన్నాయి. భారతీయ తత్త్వశాస్త్రాన్ని సుసంపన్నం చేశాయి.

ఈ పరిస్థితులలో వారి వారి సిద్ధాంతాలను ప్రవచించిన త్రిమతాచార్యులందరు ఈ దర్శన సాహిత్యాన్ని అపోసన పట్టిన వారే. వాటిలోని సిద్ధాంతాలను అంగీకరించడమో లేక తిరస్కరించడమో చేసిన వారే. ఈ దర్శనాల ప్రభావం వారి ఆలోచనా సరళి మీద అపారంగా ఉన్నమాట వాస్తవం. ముఖ్యంగా దర్శనాలలో అంతర్భాగంగా ఉన్న ప్రమాణశాస్త్రం త్రిమతాచార్యులు అధ్యయనం చేసి వాటి ఆధారంగానే సత్యాన్వేషణ, సిద్ధాంత ఆవిష్కరణ చేశారు.

అయితే ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉద్భవిస్తాయి. ఈ దర్శనాలను ఎందుకు చదవాలి? చదివితే ఒరిగేదేమిటి? చదవకపోతే ఏమౌతుంది? మొదలైనవి. మనకు భగవంతుడిచ్చిన మేధస్సు నిరర్థకం అనుకుంటే అలాంటి వారికి ఈ దర్శనాలను చదవకపోతే వచ్చే నష్టం ఏమీ ఉండదు.

ఇక చదివితే వచ్చే లాభమేమిటి అన్న ప్రశ్న. దీనికి సమాధానం చెప్పేముందు ఈ దర్శనాలలో ఉన్న విషయసంపద ఏమిటో ముందుగా ప్రస్తావించాలి. నిజమేమిటంటే ఈ దర్శనాలలో ఉన్న విషయాల జాబితా ఇచ్చే కంటే లేని విషయాలేమిటి అనే వాటినే వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చునేమో! అయినా సందర్భం వచ్చింది గనుక సంక్షిప్తంగా వీటిలోని విషయాలు:

'న్యాయం' అంటే ఏమిటి? జీవాత్మ, పరమాత్మ, సృష్టి, ప్రళయం, ప్రమాణాలు, పదార్థాలు వాటిలోని విశేషాలు, అణు సిద్ధాంతం, అస్తికత, నాస్తికత, నైతికత, ప్రకృతి, పురుషుడు, త్రిగుణాలు, తత్వాలు, యోగం, మీమాంసా శాస్త్రం, వర్ణాశ్రమ ధర్మాలు – ఇలా ఒకటేమిటి – జ్ఞానాన్ని సమగ్రం చేసుకుని, ఒక అర్థవంతమైన సఫలీకృతమైన జీవితాన్ని గడిపాననే సంతృప్తి అధ్యయనం చేసిన ప్రతివారిలో కలిగించే విషయ సంపద అంతా వీటిలో ఉంది.

ఇక మరొక ప్రధానమైన అంశం. దర్శనకారులు ఒక్కొక్కరు ఒక విషయాన్ని అనేక కోణాలలో పరిశీలించి సత్యాన్వేషణ చేశారు. ఏ విషయాన్నైనా ఒకే కోణంలో చూడకుండా (tubular vision కాకుండా) అనేక కోణాల నుండి, ముఖ్యంగా వ్యతిరేక కోణాలనుండి కూడా (opposite angle) పరిశీలించాలనే దక్పథాన్నే ఈ దర్శన సాహిత్యంలోని విభిన్న ఆలోచనా సరళులు మనలో కలిగిస్తాయి. మన మేధస్సుకు పదను పెడతాయి. ఈ దృక్పథం కలిగిన నాడు అది ఈ దర్శనాలకే పరిమితం కాదు. మనం ఎన్నుకున్న ఏ శాస్త్ర విజ్ఞానంలోని ఏ అంశాన్నైనా విభిన్న దృక్పథాలలో పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చేటందుకు తోడ్పడతాయి. వీటిలోని విశ్లేషణా వైభవం, పరిశీలనా పద్ధతి ఏ రంగం లోని వారికైనా ఉపకరిస్తుంది, వారి కృషిని సక్రమ మార్గంలో నడిపిస్తుంది. అలాగ ఈ దర్శన సాహిత్య అధ్యయనం బుద్ధిజీవులందరికి ఉపయుక్తమే – ఏ విధంగాను నిరర్థకం కాదు. ఇది సత్యం.

చాల మంది నేననుకున్నదే సరియైనది, వ్యతిరేకమైనది తప్పు అని భావిస్తోంటారు. ఇది శాస్త్రజ్ఞులలో కూడా ఉండడం, వారి మధ్య భావ సంగ్రామాలు జరగడం మనం చూస్తున్నాం. ఇది అవాంఛనీయం. ఇతరుల

భావాలు తన భావాలకు వ్యతిరేకమైనా, రెండింటిని నిష్పక్షపాతంగా పరిశీలించి ఎదుటవారి భావం సరియైనదని భావిస్తే అంగీకరించాలి. లేకపోతే సోపపత్తికంగా తిరస్కరించాలి. అంతేగాని వితండవాదం పనికిరాదు. ఇది ఒక సంస్కారం. ఈ సంస్కారాన్ని ఈ దర్శనాలు అధ్యయనం చెయ్యడం వల్ల పొందవచ్చు.

అయితే ఈ దర్శన సాహిత్యం అపారం. అనేక మంది ఉద్ధండ పండితులు వీటి మీద ఉద్గ్రంథాలు రచించారు. అవి పండితులకు మాత్రమే పరిమితం. సామాన్యులకు, ముఖ్యంగా దర్శన సాహిత్యం అధ్యయనం చెయ్యాలనే ఆసక్తి ఉన్నా అలాంటి ఉద్గ్రంథాలు చదివే అవకాశం లేనివారికి అతి సరళమైన భాషలో సులభగ్రాహ్యంగా ఉండేలా ఈ చిన్న గ్రంథాన్ని అందిస్తున్నాను. దీన్ని విజ్ఞులు ఆదరిస్తారని, చదివిన తరువాత పెద్దలు, మహాపండితులు వ్రాసిన గ్రంథాలను అధ్యయనం చెయ్యాలనే ఉత్సుకత వారిలో కలుగుతుందని ఆశిస్తూ....

**రచయిత**